


కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 27, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఎన్నికల నిబంధన కొన్ని చోట్ల అమలు మరి కొన్ని చోట్ల నిర్లక్ష్యం



- మండలంలో అనేక చోట్ల పార్టీల దిమ్మలకు స్తూపాలకు వేయని ముసుగులు

**కెరటం న్యూస్ మార్చి 26 దుమ్ముగూడెం:** దేశవ్యాప్తంగా త్వరలో పార్లమెంట్ ,మరికొన్ని రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి మార్చి 16 వతేది నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు అధికారికంగా ప్రకటించింది ఈ నేపథ్యంలో దుమ్ముగూడెం మండలంలో మిగతా 2లో..






# కవితపై తప్పుడు కేసు బనాయించారు

- ఎంపీ రవిచంద్ర
- న్యాయ వ్యవస్థపై గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉంది: ఎంపీ రవిచంద్ర
- కవిత నిర్దోషిగా బయటకు వస్తారు: ఎంపీ రవిచంద్ర

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఈడీ తప్పుడు కేసు బనాయించి విచారించిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఆమెకు ఏ మాత్రం సంబంధం లేనప్పటికీ రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టి జైలుకు పంపడం తీవ్ర విచారకరం, దురదృష్టకరమన్నారు.కవితను జైలుకు పంపడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఢిల్లీలో మంగళవారం తనను కలిసిన మిగతా 2లో..

# బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్రకు అపూర్వ స్వాగతం





- జిల్లా సరిహద్దున ఘన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు
- మేళ తాళాలు, బాణాసంచాతో భారీ ప్రదర్శన
- ఖమ్మం మున్నేటి దగ్గరనుండి బీజేపీ భారీ ర్యాలీ
- బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం
- జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఖమ్మం
- దేశ వ్యాప్తంగా మరోసారి మోడీదే హవా :తాండ్ర వినోద్ రావు

4 లో

# ఎన్నికల నిబంధన కొన్ని చోట్ల అమలు మరి కొన్ని చోట్ల నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వ ఎన్నికల యంత్రాంగం ఎన్నికల కోడ్ అమలులో భాగంగా.ప్ర ప్రథమంగా మండల కేంద్రం లక్ష్మీనగరంలో సెంటర్ లో పార్టీ ల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను హెూర్డింగ్ లను తొలగించడంతోపాటు వివిధ గ్రామాలలో అనేకచోట్ల వివిధ పార్టీల దిమ్మలకు ముసుగులు వేసింది ఇంతవరకు ఎన్నికల కోడ్ నీ అధికారులు అమలు చేస్తూ బాధ్యతగా వ్యవహరించినట్లు కనిపిస్తున్నా అదే స్థాయిలో నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తుంది మండలంలో ఇంకా అనేక చోట్ల భద్రాచలం చర్ల ప్రధాన రహదారికి అనుకొని వున్న అనేక గ్రామాలలో పలు రాజకీయ పార్టీ దిమలకు పలు రాజకీయ పార్టీల స్థూపాలకు ఇంకా ముసుగులు వేయలేదు మండల కేంద్రం లక్ష్మీనగరంలో ఓ రాజకీయ పార్టీకి చెందిన భారీ స్థూపాలకు ఇప్పటికీ ఎటువంటి ముసుగులు వేయలేదు రేగుబల్లి లో రెండు చోట్ల రెండు పార్టీలకు చెందిన దిమ్మలకు నర్సాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు వున్న రెండు రాజకీయ పార్టీల దిమ్మలకు ఇంకా ముసుగులు వేయలేదు.ములక పాడు అంబేత్కర్ విగ్రహం సమీపంలో ఓ రాజకీయ పార్టీ కి చెందిన దిమ్మకు, చిన్న నల్లబెల్లి గ్రామ ప్రధాన సెంటర్ లో మరో రాజకీయ పార్టీ దిమ్మకు ,ఎస్ కొత్తగూడెం గ్రామ ప్రధాన రహదారి పక్కనే ఉన్న రాజకీయ పార్టీ దిమ్మకు ఏటువంటి ముసుగులు వేయలేదు. ఇలా కొన్ని చోట్ల పార్టీ దిమ్మలకు ముసుగులు వేసి మరీ కొన్ని చోట్ల ముసుగులు వేయక పోవడం ,ఓకే గ్రామంలో పక్క పక్కనే వున్న కొన్ని దిమ్మలకు ముసుగులు వేసిన అధికారులు పక్కనే వున్న మరికొన్ని పార్టీ దిమ్మలకు ముసుగులు వేయక పోవడంతో ముసుగు వేయని.పార్టీల దిమ్మలకు ఎన్నికల నియమావళి.వర్తించదేమో నని వ్యంగంగా మాట్లాడుకుంటున్నారు స్థానిక ప్రజలు

## సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ సివిల్ సర్జన్ డా. కే ప్రసన్న జ్యోతి( ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణురాలు) గారిచే విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి, ఇతర అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటం , నివారణ చర్యల గురించి వివరించారు. యుక్త వయసు అమ్మాయిలకు వచ్చే హార్మోన్ అసమతుల్యత, గైనిక్ సమస్యలు, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గుదల, మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి సుజాత, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, ఎకనామిక్స్ అధ్యాపకురాలు జి అరుణ, డా. కే వీరన్న, ఎం శ్రీనివాసరావు మొదలగు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కవితపై తప్పుడు కేసు బనాయించారు

(మొదటిపేజీ తరువాయి..)

విలేఖరులతో మాట్లాడారు. కవిత బెయిల్ పిటీషన్ ఏప్రిల్ 1న విచారణకు వస్తుందని తెలిపారు. మహానేత కేసీఆర్,ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ఇలాంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడదని స్పష్టం చేశారు. లోకసభ ఎన్నికల్లో లబ్దిపొందాలని బీజేపీ ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నదని, అటువంటివాటిని తమ తెలంగాణ ప్రజలు భగ్నం చేస్తారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ పట్ల తమకు అపారమైన గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉందని,కవిత నిర్దోషిగా బయటకు వస్తారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఉన్నారు.

## యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన ఐదు రోజుల ఐడియాథన్ వర్క్ షాప్



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:**సృజనాత్మకతతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం కళాశాలలో ఐడియాథన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన జి. కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని, అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు. ఆర్ ఐవో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ఐదు రోజుల పాటు జరుగుతుందని, ఈ వర్క్ షాప్ లో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి, ఒక మంచి నమూనాగా తీర్చడం పై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. విద్యతో పాటుగా ఇటువంటి వర్క్ షాప్లు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆలోచనలకు పదును పెట్టినట్లు అవుతుందని, క్రొత్త స్టార్టప్స్కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సుతో ఉద్యోగాలలో వేటు పడుతున్న ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను ఆచరణలో పెట్టి చివరి రోజు ఎక్స్పో నిర్వహిస్తామని వారు తెలిపారు. వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎన్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా?యన్. శ్రీనివాసరావు, డా? స్ఫూర్తి, డా? మెర్లిన్ లిండా, డా? సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర-విజయవాడ ఉదయం 6:30 సర్వీసు లేక ప్రయాణికులు ఇబ్బందులు




- **ఆర్టీసీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి**
- **మదిర నందిగామ సాయంత్రం 6 గంటలకు బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని ప్రజల కోరిక**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజక వర్గం నుండి విజయవాడ కు వందలాది మంది ప్రయాణీకులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు,మధిర నుంచి రైలు మార్గం ఉన్నప్పటికీ ప్రధానముగా బస్సు సౌకర్యం మీదనే ఆధారపడు తుంటారు ప్రతి 20 నిముషాలకు బస్సు ఉన్నట్టు చార్టో చూపిస్తున్నప్పటికి అమలులో నిర్లక్ష్యం వెంటాడుతుంది,ఉదయం కొంతమంది ప్రయివేట్ ఉద్యోగస్తులుకు,వివిధ పనులు మీద విజయవాడ వెళ్ళేవారికి ఉదయం 6:30 నిముషముల సర్వీసు నడపక పోవడం వలన విధులకు వెళ్ళేవారు గత కొంత కాలముగా చాలా ఇబ్బందులు పడుతున్నారు సర్వీస్ ఉన్నదీ,లేనిదీ తెలిపే సూచిక బోర్డు లేకపోవటం వలన సమస్య ఎదురవుతున్నది, అసలు సర్వీసు ఉన్నదీ లేదో ఎంక్వయిరీలో ఉన్న వారికే తెలియక పోవడం కొసమెరుపు. కాగా డ్రైవర్లు రావటంలేదని, విద్యార్థుల పరీక్షలకు వెళ్ళాయని అప్పుడప్పుడు పొంతన లేని సమాధానం చెబుతూ సమస్యను దాటవేస్తున్నారు. ఉదయం 6:30కు మధిర విజయవాడ బస్, సాయంత్రం 6 మధిర నందిగామ బస్సు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు.

# నర్సాపురం పాఠశాల భవన నిర్మాణ దాతలు సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలకు ఘన సత్కారం



**కెరటం న్యూస్ మార్చి 27 దుమ్ముగూడెం :** తాము పుట్టిన గడ్డ తాము విద్యను అభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకోవాలన్న పెద్ద మనసు తో లక్షల రూపాయలు వెచ్చించి నర్సాపురం లో సూదిరెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను భవనాన్ని నిర్మించిన దాత లైన ఆమెరికాలో నివాసం ఉంటున్న ప్రవాస భారతీయు లు శ్రీ సూది రెడ్డి రామకృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి సోదరులును. మంగళ వారం నర్సాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల వెంకటేశ్వరావు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల భవన నిర్మాణ దాతలైన రామకృష్ణారెడ్డి మోహన్ రెడ్డి సోదరులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించి. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను నాణ్యమైన విద్యను గురించి అడిగి తెలుసుకున్నారు ఉన్నతమైన లక్ష్యాలు సాధించాలంటే కటోర శ్రమ అవసరమని సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదని రామకృష్ణారెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. బాగా చదివి మంచి ర్యాంకులు సాధించి చదువుకున్న పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఇంతటి చక్కటి వసరులను అందించి మా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సూదిరెడ్డి నాగిరెడ్డి మెమోరియల్ సొసైటీ వారికి మేము సర్వదా రుణపడి ఉంటామని, భవిష్యత్తులో మేము కూడా స్థిరపడి ఇటువంటి స్వచ్ఛంద, సహాయ కార్యక్రమాలు చేస్తామని విద్యార్థులు రామకృష్ణారెడ్డి సోదరులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ళ వెంకటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంప్రదాయాలతో
# ముత్యాలమ్మ జాతర



**కెరటం న్యూస్ మార్చి 26 దుమ్ము గూడెం:** మండల పరిధి అచ్చితపురం లో ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర జరిగింది కోయ సంప్రదాయాలతో ముత్యాలమ్మ తల్లికి అచ్చు తపురం గ్రామ ప్రజలును సల్లంగా కాపాడాలని కోరుకుంటూ మొక్కులతో కూడిన నైవేద్యాలు చెల్లిస్తూ గ్రామ ప్రజలు గ్రామ భక్తుల తో మేళతారలలతో సంబరం చేస్తూ పీడ గంప ను ఎత్తుకొని ఊరి పొలిమేర దాకా ముత్యాలమ్మ తల్లిని సంతోషంగా సాగనంపారు. ఈ ముత్యాలమ్మ జాతర వేడుకలలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర కార్యదర్శి వెంకట్ పిసోడి మారయ్య గ్రామ పెద్దలు పోయి పూజారులు తెల్లం ధర్మయ్య తెల్లం వీరస్వామి తెల్లం లక్ష్మీ నరసు కనితి నారాయణ పూనం రామ్మూర్తి గ్రామ ప్రజలు జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్ణశాల సీతారాములను దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సతీమణి ఉషానాయుడు



**కెరటం న్యూస్ మార్చి 26 దుమ్ముగూడెం :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నీ మంగళవారం భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి. ఎం వెంకయ్య నాయుడు సతీమణి ఉషా నాయుడు వారి కుటుంబ సభ్యులు దర్శించుకు న్నారు ముందుగా ఆలయంలోకి వెళ్లి సీతారాములను దర్శించుకుని పూజలు నిర్వహించిన వారు ఆలయ పరిసర ప్రాంతాలను కుటీరమును గోదావరి నది తీరం తిలకించి అనంతరం సీతమ్మవారి నార చీరల గుర్తులు ప్రాంతాన్ని సందర్శించి తిలకించారు సాధారణంగా గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి నుండి ఎమ్మెల్యే మంత్రి ముఖ్య మంత్రి ఆ పైన పదవులు ఉన్న వారు వారి కుటుంబ సభ్యులు ఇలా పర్యాటక ప్రాంతాలకు పుణ్యక్షేత్రాలకు వచ్చిన సందర్భంలో భారీగా పోలీసు బందోబస్తు పెద్ద హడావుడి జరిగే రోజులివి కానీ ఏకంగా భారతదేశా నికి అత్యున్నత పదవిలో ఉండి ఐదేళ్లపాటు ఉపరాష్ట్రపతిగా సేవలం దించిన వెంకయ్య నాయుడు కుటుంబం పర్ణశాల ఆలయాన్ని దర్శించుకోవడా నికి వచ్చిన సందర్భంలో ఆలయ అధికారులు కనీసం సాల్వాతో నైనా సన్మానించి సాదరంగా ఆలయంలోకి ఆహ్వానిం చడం కూడా లేని అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడింది ఒక అత్యున్నత స్థాయి రాజ్యాంగ పదవిని అలంకరించిన వ్యక్తి కుటుంబం ఎటువంటి భద్రత ఏర్పాట్లు లేకుండా అతి సాధారణ పౌరులు లాగా ఎటువంటి అంగు ఆర్భాటాలు లేకుండా పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన పర్ణశాలకు వచ్చి వెళ్లడం ఈ పర్యటన సందర్భంగా వారి వెంట స్థానిక పోలీసులు కూడా లేకపోవడం స్థానికంగా చర్చనీయశమైంది.

# కరపత్రాలు పంపిణి



**భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ యువజన సంఘం మరియు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక భద్రాచలం బీసీ బాలుర హాస్టల్లో వసతి గృహంలో మహనీయుల జయంతి కరపత్రాలను సంఘ బాధ్యులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దోమల సత్యనారాయణ విద్యార్థులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు మాత్మ జ్యోతిబాపూలేకు భారతరత్న ప్రకటించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు ఎంతోమందికి ఉచిత విద్య మహిళలకు విద్య కల్పించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న ప్రకటించబడటం చాలా దురదృష్టకరమని కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వాలు మేలుకొని మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న ప్రకటించాలని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది నిరంతరం విద్యార్థుల కోసం వారి డైట్ ఫీజుల కోసం మే చార్జీల కోసం పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ టి ఎస్ ఎస్ ఏ అని వారు తెలిపినారు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం లాగా కాకుండా కొత్త ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిరుద్యోగుల పట్ల వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆరు ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్రకు అపూర్వ స్వాగతం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** 2024 పార్లమెంటు ఎన్నికల్లో హాట్ సీటుగా మారిన ఖమ్మం లోక్ సభ సీటును దక్కించుకొని తొలిసారిగా ఖమ్మం వచ్చిన బిజెపి ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు ఖమ్మం గుమ్మంలో అపూర్వ స్వాగతం లభించింది. వందలాది మంది బిజెపి కార్యకర్తలు కార్లు, ద్విచక్ర వాహనాలతో వినోద్ రావుకు ఖమ్మం జిల్లా సరిహద్దున నాయకను గూడెం వద్ద గ్రాండ్ వెల్కమ్ పలికారు. మేళతాళాలు బాణాసంచా పేలుస్తూ జైశ్రీరామ్ నినాదాలతో ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావుతో పాటు, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నేత ధర్మారావు తదితరులు జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...







భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనస్వాగతం పలికారు. హైదరాబాదు నుంచి వచ్చిన ఆయనకు ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం దగ్గర ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి కార్లలో ర్యాలీగా ఖమ్మం కాల్వొడ్డు వద్దకు చేరుకోగానే వందలాది యువ కార్యకర్తలు బైక్ ర్యాలీ తో స్వాగతం పలికారు. జై శ్రీ రామ్, జై మోడీ, జై వినోద్ రావు నినాదాలతో ఖమ్మం మార్మోగింది. మయూరి సెంటర్జ్ జెడ్ పి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ – గెలుపే లక్ష్యంగా పోరాడతామని క్లస్టర్ కన్వీనర్ ధర్మారావు చెప్పారు. ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచే మోడీ ప్రభుత్వం లోని 400 సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉండేటట్లు గెలుస్తామని జిల్లా అధ్యక్షుడు గెల్లా సత్యనారాయణ దీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మరొక్కసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని ఈ సందర్భంగా వినోద్ రావు అన్నారు. దేశ వ్యాప్తంగా మోడీ ప్రభంజనం తెలంగాణలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ సారి ఖమ్మంలో కమలవికాసం తథ్యం అన్నారు. ఖమ్మంలో కూడా ఏ పల్లెకి పట్టణానికి వెళ్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజలు, యువత మహిళలు, రైతులు రైతు కూలీలు భాజపా, మోడీలకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఖమ్మం పార్లమెంటులో భాజపాన్ని గెలిపించాలని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అధిష్టానం ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఖమ్మంలో కదం తొక్కిన కమలదళం

అనేక పరిణామాల మధ్య ఖమ్మం ఎంపీ సీటును దక్కించుకున్న బిజెపి నేత తాండ్ర వినోద్ రావుకు మంగళవారం ఖమ్మంలో బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తిస్తూ వందలాదిమంది బీజేపీ కార్యకర్తలు కాల్వొడ్డు ప్రాంతంలో వినోద్ రావుకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా మేళ తాళాలతో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం వద్ద వందలాధి కార్ల తో గ్రాండ్ గా ఖమ్మంలోకి ప్రవేశించిన వినోద్ రావుకు కాల్వొడ్డు వద్ద నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఖమ్మంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తాండ్ర వినోద రావు తదితరులు ప్రసంగించారు. ఒక విధంగా తాండ్ర వినోద్ రావు రాకతో బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ధర్మా రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యాం రాథోడ్, నున్న రవి, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ కిరణ్, ఎస్టీ మర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, వేణు గోపాల రెడ్డి కొవ్వూరు నాగేశ్వరావు దుద్దుకురి వెంకటేశ్వర్లు మండదపు ప్రభాకర్ రెడ్డి,మరుతి ప్రసాద్ జిల్లా నాయకులు మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, పిల్లలమర్రి వెంకట్, రాజ్పుట్ భద్రం, కుమిలి శ్రీను, పొట్లపల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు,పి.ఎఫ్, ఇ.యస్.ఐ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన

- **మంద వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మున్సిపాల్టీలో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉన్నాయి మున్సిపల్ కార్మికుల కష్టాలు.నెలనెల వేతనాలు సక్రమంగా రాక పస్తులుంటూ పనులు చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %డ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మధిర పురపాలక సంఘం మేనేజర్ పి.రవిందర్ కు మున్సిపల్ కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుండి ప్రతినెలా పి.ఎఫ్, ఇయస్ఐ పేరుతో సోమ్ము మినహాయిస్తున్నారు కానీ కార్మికులకు ఎటువంటి సమాచారం లేదని ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించలేదని అనారోగ్య సమస్యలు వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు బట్టలు, సబ్బులు,నూనెలు చెప్పులు విధిగా అందించాలని ఆదేశాలు ఉన్నా మధిరలో అటువంటి వేమి కార్మికులకు వర్తించడంలేదన్నారు. మున్సిపల్ కార్మికులు శ్రమ దోపిడికి గురిఅవుతున్నారని శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మధిర మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం సహించేది లేదని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాంగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, గడ్డం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు.



# కనీస వేతనాలు జీవోను సవరించాలి

- **సిఐటియు డిమాండ్**

**చాట్ల మిత్ర, కెరటం న్యూస్ ప్రతినిధి:** షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ కనీస వేతనాలు జీవోల్లో పెట్రోల్ బంకులు సినిమా హాలు షాపింగ్ మాల్స్ వర్కర్లకు




వర్తించే జీవో ఆర్ టి నెంబర్ 26,53,54,57 %+పా%లకు ప్రాథమిక నోటిఫికేషన్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఈ జీవో లలో ప్రకటించిన కనీస వేతనాలు వాస్తవాలకు విరుద్ధంగా కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని ఈ జీవోను సవరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు కనీస వేతనాలు జీవాలను సవరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నుండి రాష్ట్ర కార్మిక శాఖ అధికారులకు వ్యక్తిగత దరఖాస్తులు పెట్టించే కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల కార్మికులు కలుసుకొని ప్రచారం నిర్వహించడంతోపాటు దరఖాస్తులు పెట్టించే విధంగా కార్మికులతో సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడారు గత 12 సంవత్సరాలుగా కనీస వేతనాలు జీవోల సవరణ జరగలేదని దీనివల్ల రెండుసార్లు వేతనాల పెరుగుదలను కార్మికుల నష్టపోయారని సిఐటియు పేర్కొన్నది తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుసార్లు పిఆర్సి ని ప్రకటించిన ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కనీస వేతనాలు జీవోలను సవరించలేదని సిఐటియు విమర్శించింది రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నోటిఫికేషన్ లో అన్ స్కిల్డ్ కార్మికులకు 12932 వేతనాన్ని నిర్ణయించడం చాలా అన్యాయమని సిఐటియు పేర్కొన్నది పాత జీవోలోని మూలవేత్తనానికి డి ఎ పాయింట్లు 1768ను కలిపి వేతనాన్ని ప్రతిపాదించారని ఇలా ప్రతిపాదించటం కనీస వేతన చట్టానికి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కనీస వేతనాలు జీవోల సవరణ కోసం అనేక పోరాటాలు నిర్వహించామని నాటి ప్రభుత్వం పోరాటాలను పెడచెవిన పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్ట ప్రకారం కనీస వేతనాలను సవరిస్తారని మెరుగైన వేతనాలు వస్తాయని కార్మికుల ఆశించారని సిఐటియు తెలిపింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయిందన్న తీరుగా కనీస వేతనాలు జీవాలను  నోటిఫికేషన్ ఇచ్చారని సిఐటియు విమర్శించింది గడిచిన 12 సంవత్సరాల కాలంలో ద్రవయోల్బణం సగటున 6.4% ఉందని నిత్యవసర సరుకుల ధరలు 200 శాతం నుండి 300% వరకు పెరిగాయని సిఐటియు గుర్తుచేసింది కనీస వేతనాలు చట్టం 1948 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం మరియు 1992 సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని ఈ ప్రతిపాదనలో తక్షణమే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది కనీస వేతనాలు నిర్ణయానికి డాక్టర్ అక్రోయిడ్  ఫార్ములాను అనుసరించి కుటుంబం యూనిట్ గా నిత్యావసర సరుకుల ధరలు విద్యా ,వైద్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని వేతనాలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు ప్రస్తుత ధరలను పరిగణలోకి తీసుకుంటే కార్మికులకు కనీస వేతనం 28 223 రూపాయలు ఉండాలని అదేవిధంగా విడిపి రేటు 16 రూపాయలు ఉండాలని సిఐటియు డిమాండ్ చేసింది కేటగిరీల మధ్య వ్యత్యాసం 15 నుండి 20% ఉండాలని సిఐటియు కోరుతుంది ప్రభుత్వ నియమించిన కమిటీలు ధరల పెరుగుదల ప్రజలకు కార్మికుల కొనుగోలు శక్తి అన్నింటినీ పరిగణలోకి తీసుకొని న్యాయబద్ధంగా షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాలను సవరించాలని సిఐటియు డిమాండ్ చేసింది కనీస వేతనాలను ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ లకు కార్మికుల నుండి సవరణలను ప్రతిపాదించడం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది కార్మికుల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్లకు సవరణలు చేసి కనీస వేతనాలు న్యాయబద్ధంగా నిర్ణయించి ఫైనల్ నోటిఫికేషన్లు జారీ చేయాలని లేని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి నకిరేకంటి నాగరాజు శ్యామల అజయ్ కుమార్ రాయల రాములు పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్ దుర్గ శ్రీనివాస్ రావు సినిమా హాల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము శ్రీను వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు న్యాయం చేస్తా

- **హామీ ఇచ్చిన రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి**
- **టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో రూరల్ ఏసీపీని కలిసిన జర్నలిస్టు ప్రతినిధుల బృందం**



**ఖమ్మం, మార్చి 26, కెరటం న్యూస్:** కారేపల్లి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు గైరాజరవుతున్న నేపథ్యంలో పలు పత్రికలలో వార్తలు రావడం జరిగింది. ఇట్టి విషయమై ఈనెల 18న అదే కారేపల్లి పాఠశాలలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చేత ఇరువురి విలేకరులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి జర్నలిస్టులకు న్యాయం చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టు ప్రతినిధుల బృందం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డిని మంగళవారం కలిశారు. అందుకు స్పందించిన రూరల్ ఏసిపి మరోమారు విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, భాస్కర్, మందుల ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, సాయి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జిల్లా నాయకులు రోసిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలను మంజూరి చేయాలనీ  డి. ఆర్. డి. ఓ కి టెక్నికల్ అసిస్టెంట్ ల యూనియన్ వినతి





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు మరియు బి. ఎఫ్. టి లకు పెండింగ్ లో ఉన్న రెండు నెలల జీతాలను మంజూరి చేయాలని ప్రతినెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలని కోరుతూ ఖమ్మం జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు పగిడిపల్లి మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్, గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సి నందు గౌరవ డి. ఆర్. డి. ఓ ఆర్ సన్యాసయ్య గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. ఆర్. డి. ఓ స్పందిస్తూ మీ సమస్యల పరిస్కారానికి  కృషచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ నజీర్, కోశాధికారి ఆదుర్తి రమేష్, ఉపాధ్యక్షులు దండాల నరసింహారెడ్డి, జాయింట్ సెక్రటరీ లు బి డేవిడ్ రాజు, ఎల్ నాగారత్నం (వాణి ),ప్రచార కార్యదర్శి లు సపావత్ నాగేశ్వర్రావు, కార్యవర్గ సభ్యులు పి విజయలక్ష్మి, వేల్పుల ముత్తయ్య, ఎన్ గోపాల్, ఏ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.